

టీజీడీఏ నిజామాబాద్ యూనిట్ కార్యవర్గం ఏర్పాటు

కామారెడ్డిటౌన్, ఏప్రిల్29 :తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (టీజీడీఏ) నిజామాబాద్ యూనిట్ నూతన కార్యవర్గం ఏర్పాటైంది. అధ్యక్షుడిగా డాక్టర్ ఎం.శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా బన్సిలాల్, కోశాధికారిగా రాజు గౌడ్, జీసీ మెంబర్‌లుగా కిషోర్‌గౌడ్, వసంత్‌కుమార్, మదుసూధన్, వైస్ ప్రెసిడెంట్‌లుగా జ్యోతి, కృష్ణ, రవీందర్‌మోహన్, జాయింట్ సెక్రటరీలుగా గౌతమి, వెంకటేశ్వర్లతో కూడిన కార్యవర్గాన్ని ఏర్పాటుచేసినట్లు అధ్యక్షుడు శ్రీనివాస్ తెలిపారు.





- తేలిన జహీరాబాద్ బరిలో ఉన్న అభ్యర్థుల లెక్క
- పోటీలో మొత్తం 19 మంది అభ్యర్థులు
- ఏడుగురు నామినేషన్ల ఉపసంహరణ
- ఇక ప్రచారానికి సన్నాహాలు
- మూడు ప్రధాన పార్టీల భిన్న ప్రచార వ్యూహాలు
- రాజకీయ సమీకరణాలపైనే ప్రత్యేక కసరత్తు

ఇక సమరమే!


కామారెడ్డి, ఏప్రిల్29 (ఆంధ్రజ్యోతి): జహీరాబాద్ లోక్‌సభ పార్లమెంట్ పరిధిలో బరిలో ఉండే అభ్యర్థుల లెక్క తేలింది. ఇక ప్రచారంపై, ఓట్లు కొల్లగొట్టడంపై ప్రధాన పార్టీల అభ్యర్థులు దృష్టిసారించనున్నారు. లోక్‌సభ స్థానంలో బలమైన అభ్యర్థులు బరిలో దింపిన కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ ప్రచారాలు మరింత హోరెత్తించనున్నారు. స్టార్ క్యాంపెయినర్‌లను రంగంలోకి దింపి ఓటర్లను ఆకర్షించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పోటీలో ఉండే అభ్యర్థుల లెక్క తేలడంతో ఇంకా రాజకీయం వేడెక్కనున్నది.

బరిలో 19 మంది అభ్యర్థులు

జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో ఈ ఎన్నికల్లో 19 మంది అభ్యర్థులు బరిలో నిల్వనున్నారు. ఈ పార్లమెంట్ పరిధిలో మొత్తం 40మంది నామినేషన్‌లు దాఖలు చేశారు. ఇందులో పరిశీలన సమయంలో 14మంది నామినేషన్‌లను వివిధ కారణాలతో అధికారులు తిరస్కరించారు. దీంతో 26మంది బరిలో ఉండగా ప్రధానపార్టీల అభ్యర్థులు నామినేషన్‌లను వేసిన వారిని ఉపసంహరించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారు. దీంతో సోమవారం ఉపసంహరణ నాటికి ఏడుగురు తమ నామినేషన్లను వెనక్కి తీసుకున్నారు. దీంతో జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో 19మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ప్రధాన పార్టీలైన బీఆర్‌ఎస్ నుంచి గాలి అనిల్‌కుమార్, బీజేపీ తరఫున బీబీ పాటిల్, కాంగ్రెస్ తరఫున సురేష్ షెట్కార్, తెలంగాణ ప్రజాశక్తిపార్టీ నుంచి బస్వరాజ్, ఆలిండియా పార్వర్డ్ బ్లాక్ నుంచి మచ్చేందర్, అలెన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫర్మర్స్‌పార్టీ నుంచి మణి, ధర్మ సమాజ్ పార్టీ టీడీఎస్ మణి, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి మల్లెపు మోహన్‌రెడ్డి, ఇండియా ప్రజాబంధు పార్టీ నుంచి దుర్గయ్యలతోపాటు మరో 10 మంది స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉండనున్నారు.

ఇక త్రిముఖ పోరే..

పార్లమెంట్ ఎన్నికల్లో విజయాన్ని సొంతం చేసుకోవడానికి ఎవరికి వారే ఎత్తులకు పై ఎత్తులు వేయనున్నారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాలు గెలిస్తేనే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు సాధించవచ్చని నిర్ణయాత్మక శక్తిగా మారే అవకాశం ఉంటుందని ఓటర్లకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎక్కువగా ఉన్నందున వారి మద్దతుతో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ ప్రజల్లోకి వెళ్తున్నారు. మున్ముందు నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభలు తమకు కలిసివస్తుందని భావిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల వైఫల్యాలు ఎంపీగా పనిచేసిన బీబీ పాటిల్ వైఫల్యాలను సమస్యలను ఎత్తిచూపి జనాదరణ పొందాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ భావిస్తున్నారు. ప్రజా ఆదరణ కలిగిన పార్టీ అధినేతలను రప్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జహీరాబాద్, బాన్సువాడ నియోజకవర్గాల నుంచి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు గెలువడంతో ఆ పార్టీకి ఈ ఎన్నికలు కలిసివస్తాయని భావిస్తున్నారు. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీబీ పాటిల్ సిట్టింగ్ ఎంపీగా కొనసాగడంతో జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలలో సంబంధాలు ఉండడంతో పార్లమెంట్ ఎన్నికలు తమకు కలిసివస్తాయని భావిస్తోంది. రెండు పర్యాయాలుగా కేంద్రంలో అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి ఇచ్చిన నిధులు ఇతర ప్రజాసంక్షేమ పథకాలపై ప్రచారం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో మూడు పార్టీల నుంచి ముగ్గురు ప్రముఖులు ఆర్థిక బలం ఉన్న నేతలే బరిలో దిగడంతో పోటీ త్రిముఖంగా మారే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు తమ వ్యూహాలతో ముందుకు సాగుతున్నాయి.



తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా

పకడ్బందీగా చర్యలు: కలెక్టర్



వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

కామారెడ్డిటౌన్, ఏప్రిల్29: తాగునీటి సరాఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ నుంచి ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంచినీటి సరాఫరా, అమ్మ ఆదర్శ పాఠశాల కింద తాగునీటి సరాఫరా, విద్యుత్, టాయిలెట్స్, చిన్నచిన్న మరమ్మతులు చేపట్టే విషయంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా తాగునీటి సరాఫరాను సమీక్షిస్తూ ఎస్‌ఆర్‌ఎస్‌పీలో నీటి లభ్యత ఉందని, బల్క్‌గా నీటి సరాఫరాకు ఎటువంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. గ్రామాల్లో నీటిఎద్దడి తలెత్తకుండా పైప్‌లైన్‌ల లీకేజీ అరికట్టాలని, అవసరం మేర నూతన పైప్‌లైన్‌లు, ట్యాంకుల నిర్మాణం, నీటి కుళాయిల కనెక్షన్‌లు, నూతన బోర్‌వెల్స్ ఏర్పాటు, పంపుసెట్ల మరమ్మతులు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎస్‌డీఎఫ్‌కింద బోరుబావులు, పంపుసెట్లు, పైప్‌లైన్ల నిర్మాణం వంటి 257 పనులు చేపట్టగా ఇప్పటికే 211 పనులు పూర్తిచేయడం పట్ల ఇంజనీరింగ్ అధికారులను అభినందిస్తూ మిగిలిన 46 పనులను కూడా మూడు రోజుల్లోగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో వెయ్యి పాఠశాలలకు రూ.10 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కాగా ఇప్పటివరకు 196 పాఠశాలలో చేపట్టాల్సినపనులపై అంచనాలు రూపొందించి 25శాతం అడ్వాన్స్‌గా 87 లక్షలు అందించామని పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మిగిలిన పాఠశాలలో కూడా చేపట్టాల్సిన పనులకు కచ్చితమైన అంచనాలు రూపొందించి బుధవారంలోగా నివేదికలు అందిస్తే 25శాతం డబ్బులు విడుదల చేస్తామని, పాఠశాలలు తెరిచేలోగా మంచినీరు, విద్యుత్, టాయిలెట్స్, స్లాబ్, ఫ్లోరింగ్, కిటికీలు, తలపులు వంటి చిన్నచిన్న మరమ్మతు పనులు చేపట్టి అన్నిపూర్తి చేయాలని అన్నారు. సమావేశంలో డీఆర్‌డీఓ చందర్‌నాయక్, డీపీవో శ్రీనివాస్, డీఈవో రాజు, మిషన్ భగీరథ ఈఈ రమేష్ పాల్గొన్నారు.

జహీరాబాద్ కో ఇన్‌చార్జీగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు



కామారెడ్డి, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా పార్లమెంట్ నియోజకవర్గాల వారిగా ఇప్పటికే ఇన్‌చార్జిలను కాంగ్రెస్ అధిష్ఠానం నియమించింది. ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ పార్లమెంట్ పరిధిలోని ఎన్నికల కోఇన్‌చార్జిలను నియమించింది. జహీరాబాద్ పార్లమెంట్ కోఇన్‌చార్జీగా ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావును కాంగ్రెస్ అధిష్ఠానం నియమించింది. పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం, నేతల మధ్య సమన్వయం లాంటి కార్యక్రమాలను కోఇన్‌చార్జీలు పర్యవేక్షించనున్నారు. ఈ లోక్‌సభ ఎన్నికలపై పార్టీ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించింది.



జిల్లాలో భానుడి భగభగ

కామారెడ్డిటౌన్, ఏప్రిల్ 29: జిల్లాలో ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదవుతున్నాయి. సోమవారం బిచ్కుంద 43.9 డిగ్రీలు, భిక్కనూర్ 43.8, తాడ్వాయి 43.8, హసన్‌పల్లి 43.3, ముక్తంపూర్ 43.3, పిట్లం 43.0, ఎల్పుగొండ 42.9, మేనుర్ 42.8, బోమ్మన్‌దేవునిపల్లి 42.7, ఆర్గోండ 42.5, దోమకొండ 42.5, మాచాపూర్ 42.4, డోంగ్లి 42.3, రామారెడ్డి 42.0, నాగిరెడ్డిపేట 42.0, రామలక్ష్మన్‌పల్లి 41.9, జుక్కల్ 41.8, పాతరాజంపేట 41.8, సర్వాపూర్ 41.7, పుల్కల్ 41.7, బీబీపేట 41.6, గాంధారి 41.6, లింగంపేట 41.6, సోమూర్ 41.5, కోల్లూర్ 41.4, బీర్కూర్ 40.9, నస్రూళ్లబాద్ 40.8, లచ్చపేట 40.5, ఇసాయిపేట 40.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

ఎంపీడీవో కార్యాలయం ముట్టడి

- మేట్‌ను తొలగించాలని ఉపాధిహామీ కూలీల డిమాండ్



ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఉపాధి కూలీలు

బీర్కూర్, ఏప్రిల్29: బీర్కూర్ సీనియర్‌మేట్ నాగరాజును విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సుమారు 500మంది ఉపాధిహామీ కూలీలు బీర్కూర్ మండల పరిషత్ కార్యాలయాన్ని ముట్టడించారు. మేట్ పనితీరు, పని ప్రదేశంలో కనీసవసతులు లేకపోవడంపై ఏపీవోతోపాటు ఉపాధిసిబ్బందిని నిలదీశారు. కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ మేట్‌కూలీలను బెదిరించడంతోపాటు వారిపట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపించారు. పని ప్రదేశంలో ఎలాంటి సదుపాయాలు కల్పించడం లేదని అన్నారు. తాగునీరు దొరక్క నీడలేక కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, నీడ కోసం టెంట్ సదుపాయాలు ఎందుకు కల్పించడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కూలీల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నాడని తన ఇష్టరీతిన వ్యవహరిస్తున్నాడని అన్నారు. పని చేయని వారికి వేతనాలు చెల్లిస్తున్నాడని, పనిచేసిన వారికి ఇబ్బంది పెడుతున్నాడని ఆరోపించారు. పనికి నిమిషం ఆలస్యమైనా పని చేయనియకుండా అడ్డుకుని ఇంటికి తిప్పి పంపుతున్నాడన్నారు. పనికోసం నాలుగైదు కిలోమీటర్ల దూరం నడిచి వెళుతున్నామని, పని అడ్డుకుంటే నడుస్తూ ఇంటికి వచ్చేస్తున్నామన్నారు. పని చేయకుండా తనను ఎందుకు అడ్డుకుంటున్నారని కూలీలు ఉపాధి సిబ్బందిని నిలదీశారు. అనంతరం అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఉపాధి కూలీలను సముదాయించారు. చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కూలీలు ఆందోళన విరమించారు.

- జహీరాబాద్ ఎంపీ సెగ్మెంట్‌లో ప్రధాన పార్టీల ప్రచార హోరు
- ప్రముఖులను రంగంలోకి దింపుతున్న అభ్యర్థులు
- అల్లాదుర్గ్‌లో నేడు ప్రధాని మోదీ విశాల్ జనసభ
- కామారెడ్డిలో మే 7న కేసీఆర్ రోడ్‌షో
- రేవంత్‌రెడ్డి సభకు కాంగ్రెస్ నేతల ప్రయత్నాలు
- అధినాయకులపైనే ఆశలు పెట్టుకుంటున్న అభ్యర్థులు
- ప్రముఖుల రాకతో వేడెక్కనున్న రాజకీయం
- ఇప్పటికే ఆయా పార్టీల అభ్యర్థులు ప్రచారాలతో ప్రజల్లోకి..



ప్రచారానికి ప్రముఖులు!









కామారెడ్డిటౌన్, ఏప్రిల్ 29: లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి తక్కువ సమయం ఉండటం, పోలింగ్ దగ్గర పడుతున్న కొద్దీ ప్రధాన పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నాయి. జహీరాబాద్ ఎంపీ సెగ్మెంట్‌లో బరిలో ఉన్న అభ్యర్థులు ఓ వైపు ప్రచారం చేస్తూనే మరోవైపు ఆయా పార్టీల ప్రముఖులను ప్రచారం కోసం రంగంలోకి దింపుతున్నారు. కేవలం లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నందున ఎంపీ అభ్యర్థులు వారి వారి అదినాయకులపైనే ఆశలు పెట్టుకున్నారు. అదినాయకులతో బహిరంగ సభలు ఏర్పాటు చేస్తే ప్రజలకు ఆకర్షించవచ్చనే ఆలోచనలో ఉన్నారు. మంగళవారం అల్లాదుర్గ్‌లో విశాల్ జనసభకు ప్రధాని నరేంద్రమోదీ రానున్నారు. మే 7న కామారెడ్డికి సీఎం కేసీఆర్ రోడ్‌షో నిర్వహించనున్నారు. కామారెడ్డిలో రేవంత్‌రెడ్డి బహిరంగ సభను నిర్వహించేందుకు కాంగ్రెస్ ఏర్పాట్లు చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి. ఇలా ఎన్నికల ప్రచారానికి ప్రముఖుల రాకతో జిల్లాలో రాజకీయం వేడెక్కనుంది.

• నేడు అల్లాదుర్గ్‌కు ప్రధాని మోదీ

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా అల్లాదుర్గ్‌లో జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ హాజరుకానున్నారు. ఈ ఎంపీ సెగ్మెట్ నుంచి బీజేపీ తరఫున ఎంపీ బీబీ పాటిల్ బరిలో ఉన్నారు. జహీరాబాద్ ఎంపీ స్థానాన్ని ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే ఆలోచనలో బీజేపీ ఉంది. ఈ నేపథ్యంలో సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలకు చెందిన ఏడుఅసెంబ్లీ నియోజకవర్గాల బీజేపీ ముఖ్యనేతలంతా ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పర్యటిస్తూ రోడ్‌షోలు, సమావేశాలు నిర్వహిస్తూ ప్రజల్లోకి వెళ్తున్నారు. అదేవిధంగా ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలోని ఇన్‌చార్జీలు సైతం ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ఎంపీ సెగ్మెట్‌లో సిట్టింగ్ ఎంపీ బీబీపాటిల్ ఉన్నందున రాష్ట్ర నాయకత్వంతోపాటు కేంద్ర నాయకులను రప్పించి ప్రచారం చేయిస్తే ప్రజలను ఆకర్షించవచ్చనే ఆలోచనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీ పర్యటన ఖరారు చేశారు. మంగళవారం మధ్యాహ్నం 3గంటలకు మోదీ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్ గెలుపుకోసం శ్రేణులకు మార్గనిర్దేశం చేయనున్నారు. పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని జహీరాబాద్, ఆందోల్, నారాయణఖేడ్, జుక్కల్, బాన్సువాడ, ఎల్లారెడ్డి, కామారెడ్డి అసెంబ్లీ సెగ్మెట్ల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించాలని బీజేపీ నాయకత్వం నిర్ణయించింది.

• 7న కామారెడ్డికి కేసీఆర్ రాక

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి గాలి అనిల్‌కుమార్‌కు బీఆర్‌ఎస్ ఈ లోక్‌సభ ఎన్నికల్లో టికెట్ ఖరారు చేసింది. నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో ఎన్నికల ప్రచారాన్ని సైతం బీఆర్‌ఎస్ వర్గాలు ముమ్మరం చేశాయి. మరోసారి జహీరాబాద్ ఎంపీ స్థానాన్ని బీఆర్‌ఎస్ కైవసం చేసుకునేందుకు ఆ పార్టీ ముఖ్యనేతలు వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నారు. జహీరాబాద్ ఎంపీ సెగ్మెట్ పరిధిలోని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ముఖ్యనేతల సమన్వయంతో బీఆర్‌ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న సమయంలో ఆ పార్టీ అధినేత సీఎం కేసిఆర్‌కు రోడ్‌షోకు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో మే 7 వ తేదిన మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కామారెడ్డిలో రోడ్‌షోకు హాజరుకానున్నారు. సాయంత్రం 5.30 గంటలకు కేసీఆర్ హాజరై ప్రసంగించనున్నారు. ఈ రోడ్‌షోకు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలల నుంచి సుమారు పెద్దమొత్తంలో ప్రజలను సమీకరించాలని బీఆర్‌ఎస్ వర్గాలు ఆలోచనచేస్తున్నాయి.

• త్వరలో కామారెడ్డికి రేవంత్‌రెడ్డి?

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సైతం జాతీయస్థాయి నాయకులను రంగంలోకి దింపనుంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున రాష్ట్ర, కేంద్రస్థాయి నాయకులు ప్రచారం నిర్వహించి విజయం సాధించారు. అదే స్థాయిలో లోక్‌సభ ఎన్నికల్లోనూ స్టార్ క్యాంపెయిన్లతో ప్రచారం నిర్వహించనుంది. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని కామారెడ్డిలో సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ ఉంటుందని ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కామారెడ్డిలో పోటీ చేయడం ఇక్కడ క్యాడర్‌తో మంచి సత్సంసంబంధాలు ఉండడంతో పాటు జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో నాలుగు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండడంతో బహిరంగ సభను నిర్వహించనున్నట్లు సమాచారం.

• ప్రముఖుల రాకతో వేడెక్కనున్న రాజకీయం

ఓ వైపు భగభగ మండే ఎండలతో వాతావరణం అంతా వేడెక్కగా మరో వైపు లోక్‌సభ ఎన్నికల వేడి రాజుకోనుంది. ప్రధాన పార్టీలకు చెందిన ప్రముఖులు ప్రచారంలోకి దిగనున్నందున రాజకీయం సైతం వేడెక్కనుంది. బీజేపీ తరఫున ప్రధాని మోదీ, కాంగ్రెస్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నుంచి మాజీ సీఎం కేసీఆర్‌లతోపాటు కేంద్రమంత్రులు ఎన్నికల ప్రచారానికి జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో పర్యటించనునండడంతో విమర్శలు ప్రతీ విమర్శలతో రాజకీయం మరింత వేడెక్కనుంది. ఇప్పటికే ప్రచారంలో ఆయా పార్టీల ముఖ్యనేతలు ఒకరిపై ఒకరువిమర్శ అస్త్రాలు వదులుతుండటంతో ఎన్నికల ప్రచారం జోరందుకుంటుంది.




ఓటర్ స్లిప్‌లను పంపిణీ చేస్తున్న అధికారులు

'ఓటర్ స్లిప్‌లను సకాలంలో పంపిణీ చేయాలి'

జక్రాన్‌పల్లి, ఏప్రిల్ 29: పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఓటర్లకు ఓటర్ స్లిప్‌లను సకాలంలో పంపిణీ చేయాలని ఎన్నికల సెక్టోరియా అధికారి, డీఎల్‌పీవో శివకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని మునిపల్లి, లక్ష్మాపూర్, నారాయణపేట్, అర్గుల్ గ్రామాల్లో ఓటర్ స్లిప్‌ల పంపిణీ తీరును ఆయన పరిశీలించారు. అంగన్‌వాడి కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఓటర్ స్లిప్‌లను అందజేయాలని సూచించారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల

ADVANCE BOOKING IN FULL SWING

Ace Director Shankar, Music Maestro A.R.Rahman,
Indian Michael Jackson Prabhudeva
కలయికతో వస్తున్న Block Buster Re-Release



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00,11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound


దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 8.00am
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లికార్జున 70 ఎంఎం - కూకట్‌పల్లి 7.30,11.15,2.30,6.15,9.30	కోణార్క్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 8.00,11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 8.00am	భుజంగ 70 ఎంఎం - జీడిమెట్ల 8.00am
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15	మహాలక్ష్మి - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
తాక్షూరి - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15	స్వప్న 70 ఎంఎం - కాటేదాన్ 2.00,9.00
ఇంద్రనాగేంద్ర 70 ఎంఎం - కర్మన్‌ఘాట్ 2.30pm	సుష్మ 70 ఎంఎం - వనస్థలిపురం 8.00am
సెన్సేషన్ - ఖైరతాబాద్ 11.15,2.30,9.15	వెంకటరమణ 70 ఎంఎం - కాచిగూడ 8.00am

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.45,8.15	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,4.30,6.50	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.10,7.10

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20 p.m	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30,4.20,7.30
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.15,10.30	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.35,4.20,7.30,10.35
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 3.45 p.m	ఏషియన్ రాధిక - కాప్రా 10.45,4.30
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.30 p.m	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,1.15,7.25
PVR గలేరియా - పంజాగుట్ట 1.05 p.m	ఏంజెల్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30,1.35,7.40
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 11.00 p.m	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 3.20 p.m
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 7.00 p.m	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 3.20 p.m
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 4.25 p.m	

మే 3న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి	తారకరామ 70ఎంఎం - కాచిగూడ	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్	వైజయంతి 70 ఎ/సి - నాచారం
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్‌ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి

మే 3న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి	తారకరామ 70ఎంఎం - కాచిగూడ	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్
సంపూర్ణ 70 - వనస్థలిపురం	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	ఆరాధన 70 ఎ/సి - తార్నాక
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్‌ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్

అన్ని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును

రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.30,6.15,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.30,6.00,9.30	SVC శివశక్తి 70 - కాప్రా 11.00,2.30,6.00,9.30

విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	సెన్సేషన్ 70 ఎంఎం - ఖైరతాబాద్ 11.30,6.15
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	తాక్షూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	నర్తకి 70ఎంఎం - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00	స్వప్న 70 ఎంఎం - కాటేదాన్ 11.00,6.00
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,2.30,6.15,9.30	సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.30,9.30	రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,2.00,5.00,7.50,10.45	జిఎస్‌ఎమ్ - మదీనగూడ 11.45,3.00,6.15,9.30	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 12.00,3.10,6.20,9.30
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 9.30,1.20,4.20,7.25,10.35	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.10,1.25,7.35,10.40	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 12.00,3.10,6.20,9.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.30,2.45,6.00,9.15	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.20,4.00,7.30,10.15	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 12.00,3.10,6.20,9.30
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.10,4.20,7.30,10.40	సినీటౌన్ - మియాపూర్ 12.00,3.10,6.20,9.30
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 12.00,3.15,6.30,9.45	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.10,4.20,7.30,10.40	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 12.00,3.10,6.20,9.30

మే 3న బ్రహ్మాండమైన విడుదల



మే 3న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్	మహాలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కొత్తపేట

లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్	ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	జిఎస్‌ఎమ్ - మదీనగూడ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	మిరాజ్ సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	లక్ష్మీనరసింహ - మియాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	అత్రియమ్ - గచ్చిబౌలి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎస్ఐ నోవు - మల్లాపూర్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR గలేరియా - పంజాగుట్ట	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మంత్రామాల్ - అత్తాపూర్	ఏంజెల్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీటైమ్ - అమీర్‌పేట	జె.పి.సినిమాస్ - చందానగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎం.పి మాల్ - కాచిగూడ	సుధా - శాలిబండ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి	

BLOCKBUSTER HIT నేడే చూడండి



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI THEATRES **జగదాంబ 70 ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్**
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్	అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి	అంజలి 70ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్	ఏషియన్ ముక్త సెన్సేషన్ కాంప్లెక్స్ - ఖైరతాబాద్

కుమార్ 70ఎంఎం - కాచిగూడ	SVC సంగీత - ఆర్.సి.పురం	అలంకార్ 70 - లంగర్‌హౌస్	BR హైటెక్ 70 - మాదాపూర్	శ్రీరమణ 70 - అంబర్‌పేట్	జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం
సినీటౌన్ ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్	వైజయంతి 70ఎంఎం - నాచారం	సూపర్ 70ఎంఎం - బాలాపూర్	శ్రీకృష్ణ 70ఎంఎం - ఉప్పల్	గణేష్ 70ఎంఎం - శంషాబాద్
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా	సాయిరాం 70 - మల్కాజ్‌గిరి	విజేత 70ఎంఎం - బోరబండ	ఏషియన్ రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్	శ్రీకృష్ణ 70ఎంఎం - ఆలియాబాద్
తాక్షూరి 70ఎంఎం - ఇసిఐఎల్	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	సాయిరంగ 70 - మియాపూర్	శ్రీదేవి 70 - చిలకలగూడ	నర్తకి 70ఎంఎం - అల్వాల్	ముకుంద్ 70 - మేడ్చల్
శ్రీరాములు 70 - మూసాపేట్	సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం	SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు	స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్	సాయిపూజ 70 - సూరారం	సాయిరాం 70 - పోచంపల్లి



తారకరామ 70 - కాచిగూడ 11.15,2.15,6.00,9.00	భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	సినీటౌన్ ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 6.00,9.15	ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ పసుపులేటి - ఖైరతాబాద్ 6.30 pm	సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15	పద్మావతి - కాచిగూడ 6.30pm	రంగ - జీడిమెట్ల 11.15,2.15,6.15,9.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.25,8.55	PVR ఎస్ఐ నోవు - మల్లాపూర్ 2.20 pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.40,10.20	మూవీటైమ్ - అమీర్‌పేట 2.15,7.45
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.20 pm	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.05,7.45	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.50,7.20	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 7.15 pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.15,4.50,11.00	INOX ఎం.పి మాల్ - కాచిగూడ 4.40 pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.45,7.35,10.25	ప్రైమ్ మాల్ - సనత్‌నగర్ 9.45 pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,11.00	INOX టిఎస్‌పి - చాదర్‌ఘాట్ 10.55,1.45,7.45,10.40		టివోలి - సికింద్రాబాద్ 4.50,10.40
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 5.05 pm	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.40,4.55,10.30	ఏషియన్ రాధిక - కాప్రా 10.45 pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.20,8.05	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.00,7.55,10.50	ఏంజెల్ - నారపల్లి 4.35,7.30,10.30	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.45,6.15,9.45
PVR గలేరియా - పంజాగుట్ట 10.25,10.15	మంజీరామాల్ - కూకట్‌పల్లి 12.00,8.10		విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.15,7.30

వేసవి సెలవుల్లో హాస్టళ్లు తెరిచి ఉంచాలి

● రిజిస్ట్రార్ కు వినతి పత్రం అందజేసిన ఏబీవీపీ నాయకులు

డిచ్‌పల్లి, ఏప్రిల్ 29: యూనివర్సిటీ వేసవి సెలవుల్లో హస్టళ్లు తెరిచి ఉంచాలని ఏబీవీపీ నాయకులు సోమవారం వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ.యాదగిరికి వినతి పత్రం అందజేశారు. విద్యార్థులకు భోజన వసతికల్పించాలని , విద్యా ర్థులంత పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారని, మెస్ బిల్లులు వర్సిటీ భరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయ కులు శివా, సాయి, అమృత్ చారి, వినోద్, సంతోశ్, పాల్గొన్నారు.

పీజీ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతం

డిచ్‌పల్లి, ఏప్రిల్ 29: తెలంగాణవిశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలల పీజీ పరీక్షలు 5వ రోజు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. ఎంబీఏ, ఎంసీఏ 4వ సెమిస్టర్, ఐఎంబీఏ 10వ సెమిస్టర్, ఎల్ఎల్‌బీ,ఎల్ఎల్ఎం 1వ సెమిస్టర్ రెగ్యూలర్ పరీక్షలకు మొత్తం విద్యార్థులు 358 పరీక్షలకు హాజకావల్సిన ఉండా 331 పరీక్షకు హాజరయ్యారని 20మంది గైర్హాజరయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఘంట చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు ఎడపల్లికి సుదర్శన్‌రెడ్డి రాక

ఎడపల్లి, ఏప్రిల్ 29: మాజీమంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నేడు ఎడపల్లికి రానున్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉదయం 9 గంటలకు ఎడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొనేందుకు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి జీవన్ రెడ్డిలు ఎడపల్లి వస్తున్నట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

హోటళ్లలో కొనసాగుతున్న ఆహారంలో కల్తీ..!

- రంగులతో ఆకట్టుకుంటున్న ఆహారపదార్థాలు
- విచ్చలవిడిగా రసాయనాల వాడకం
- ప్రజల ప్రాణాలతో వ్యాపారుల చెలగాటం
- శుచి...శుభ్రతను గాలికి వదిలేస్తున్న హోటళ్లు
- అడిగేవారు లేక యథేచ్ఛగా దందా

బోధన్ రూరల్, ఏప్రిల్ 28: బోధన్ డివిజన్‌తో పాటు జిల్లా క్రేంధంలోని హోటళ్లలో కడుపారా భోజనం చేయాలంటే ఒకింత ఆలోచించాల్సిందే.. వేలాది మందితో రద్దీగా ఉండే బోధన్ డివిజన్‌తో జిల్లా క్రేంధంలో అడ్డగోలుగా నిర్వహిస్తున్న హోటళ్లు, దాబాలు, కర్రీ పాయింట్లు, రెస్టారెంట్లకు అడ్డాగా మారింది. డబ్బు సంపాదనే లక్ష్యంగా పెట్టుకుంటున్న హోటల్ నిర్వహకులు శుచి శుభ్రతను గాలికొదిలేస్తున్నారు. ఫలితంగా ప్రజల ఆరోగ్యానికి పెనుముప్పు వాటిల్లుతోంది. ఏదో ఒక పని మీద బోధన్‌తో పాటు జిల్లా క్రేంధనికి వచ్చేవారు కాస్త ఆలస్యమైతే కడుపునింపుకోవడం కోసం హోటల్‌కు వెళ్లక తప్పదు. అలాంటి వారికి కాస్త శుచి రుచితో కూడిన భోజనం పెట్టాల్సిన నిర్వాహకులు కలుషిత భోజనాన్ని వడ్డించి అడ్డగోలు రోగాలకు ఆజ్యం పోస్తున్నారు. కుళ్లిన ఆహర పదార్థాలనే మళ్లీ మళ్లీ తయారు చేసి కల్తీ దందాకు తెరలేపుతున్నారు. రంగురంగుల రసాయనాలు కలుపుతూ ఆకర్షణీయంగా రకరకాల పేర్లతో వంటలు తయారు చేసి కాసులు మూటగట్టుకుంటున్నారు. ప్రశ్నించేవారు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. తాగునీటి నుంచి తినే అహరం దాకా ఎక్కడ కూడా శుభ్రతను పాటించడం లేదని జిల్లా ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. వెయిటర్‌లు జాగ్రతలు పాటించకపోవడం వల్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తలకు క్యాప్, మూతికి మాస్క్, చేతులకు గ్లౌజ్‌లు ధరించకుండా తినుబండారాలు వడ్డిస్తున్న పట్టించుకునే దిక్కులేదని జిల్లా ప్రజలు, మాస్టార్లు పాన్ పరాగ్‌లు నములుతూ వంటలు చేయడం ఇక్కడ సర్వసాదారణమే.. డివిజన్‌లో వైన్స్ షాపుల వద్ద డ్రైనేజి పక్క జాగ్రత్తలు పాటించకుండా ఆహారపదార్థాలను విక్రయిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. అదే విధంగా కేక్‌ల పేరిట జిల్లాలో విచ్చలవిడిగా టీ విక్రయ కేంద్రాల్లో తయారు చేసే సమోసాలు, మిఠాయిలు, ఇతర ఆహారపదార్థాలపై ఈగలు, దోమలు,ఇతర క్రిమికీటకాలు వాలకుండా జాగ్రత్తలు తీసుకోవడం లేదు.


కల్తీను నూనెను పోస్తున్న దృశ్యం(ఫైల్)


కల్తీ ఆహారాన్ని తయారు చేస్తున్న దృశ్యం (ఫైల్)

● కలర్‌ఫుల్ కెమికల్ పూతలు

ప్రమాదకర రసాయనాలు లేడ్‌క్రోమేట్,సింథటిక్ కలర్,మెటానిక్ ఎల్లో, ట్రిటాజన్ సుడాన్,ఆహారం ఆకర్షణీయమైన గులాబీ రంగు వచ్చేందుకు వాడే రోడామిన్ వంటి రంగులను ఆహారపదార్థాలతో మ్రిశమం చేస్తుండగా బహిరంగ రహస్యమే వీటితో ప్రమాదకరమైన కేన్సర్,లివర్, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.

● జాడలేని తనిఖీలు

బోదన్ డివిజన్‌లో‌తో పాటు జిల్లా కేంద్రంలో అట్టహసంగా కనిపిస్తున్న హోటళ్ల మటున అక్రమ కల్తీ దందా జోరుగా కొనసాగుతోంది. హోటళ్లలో పనిచేసే కులీలు వ్యక్తిగత పరిశ్రుభత పాటించకపోవడం, వంటకాల తయారీలో కల్తీ ఆహర వస్తువులు వినియోగించడం లాంటి అక్రమాలు షరామాముల్లైపోతున్నాయి.సంవత్సర క్రితం జిల్లా క్రేంధంతో పాటు బోదన్ డివిజన్‌లో సానిట్లైజర్ ఇన్‌స్టెషర్ అకస్మాత్తుగా హోటళ్లను తనిఖీ చేసి ఆహర కల్తీ వ్యవహారాన్ని బట్టబయలు చేశారు. దింతో వెంటనే రంగంలోకి దిగిన అప్పటి అదికారులు, స్వయంగా తనీఖిలు చేప్పటంతో కుళ్లిన మంసహరం,ప్రీజర్లలో నిల్వఉంచిన మాంసం, రసాయనాలు కలిపిన ఆహర పదార్థాలు గుర్తించారు.వెంటనే ఫుడ్ సేప్టి అధికారులను పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించాల్సిదిగా, ఆదేశించారు. దీంతో కల్తీ దందా కాస్త పక్కన బెట్టి మళ్లి షూరు చేశారు.

అంత కల్తీమయంగా మారింది



హోటళ్లలలో అంత కల్తీ నూనె వాడుతున్నారు. మండి హోటళ్లలలో భోజనం చేయాలంటే భయమేస్తుంది. హోటళ్లలలో శుభ్రత పాటించడం లేదు. అధికారులు చర్యలు తీసుకుని కల్తీని అరికట్టేందుకు కృషి చేయాలి.

- లక్ష్మణ్ చౌహాన్, బోధన్

నిబంధనలు అత్రికమిస్తే క్రిమినల్ కేసులు



ఆహర పదార్థాల నాణ్యత్రపమాణలను ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూనే ఉన్నాం.కుళ్లిన ఆహర పదార్థా లను కాలం చెల్లిన వాటిని విక్రయిస్తే క్రిమినల్ కేసు లు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసు కుం టాం. ఆహారపదార్థాల నాణ్యత విషయంలో బోధన్ ప్రజలకు హోటల్ నిర్వాహకులకు అవగాహన కల్పిస్తున్నాము. సిబ్బంది కొరత కారణంగా పని భారంపెరుగుతుంది.అయినప్పటికి ఎక్కడ కూడా తనీఖీల పట్ల నిర్లక్ష్యం చేయడం లేదు.

- బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ

'పార్లమెంట్ ఎన్నికలలో మోదీ ప్రభుత్వాన్ని ఓడించాలి'

బోధన్‌రూరల్,ఏప్రిల్29: పార్లమెంట్ ఎన్నికలలో మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. సోమవారం బోధన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికలలో ఇండియా కూటమిని బల పర్చి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీజేపీ ప్రజ సమస్యల పరిష్కారంలో విఫలమైందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించలేదన్నారు. జీఎస్టీ పేరుతో ప్రజలను, వ్యాపార వేత్తలను బీజేపీ సర్కారు దోచుకుంటుందని విమర్శించారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మాట నిలబెట్టుకోలేదని, రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేదని పేర్కొన్నారు. దేశ ప్రజల ఆస్తులైన బ్యాంకులు, ఎల్ఐసీ, రైల్వే, బొగ్గు గనులు, రక్షణ రంగం మొదలగు సంస్థలను కార్పొరేట్ సంస్థలను నరేంద్ర మోడీ దోచి పెడుతున్నారని విమర్శించారు. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ కార్యదర్శి శంకర్ గౌడ్, నుర్జహన్, జిల్లా కమిటీ సభ్యులు ఏశాల గంగాధర్, నస్నేసాబ్, పట్టణ కమిటీ సభ్యులు కుమారస్వామి, దాసి, గోపి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రమేష్ బాబు

తిరోగమన వాదులను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలి

పెద్దబజార్, ఏప్రిల్ 29:దేశంలో పేట్రేగిపోతున్న ఫాసిస్టు శక్తులను తిరోగమన వాదులను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ అన్నారు. సోమవారం నగరంలోని కోటగల్లిలోగల శ్రామిక భవన్‌లో కాకతీయ యూనివర్సిటీలో లౌకిక విలువలు సాహిత్యం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతంగా జరుగుతున్న సదస్సులో చొరబడి పాసిస్టు మూక అల్లరి సృష్టించడాన్ని ప్రముఖ కవులు డాక్టర్ రవీందర్, మేర్సి మార్గరేట్ నరేష్‌కుమార్ సూఫి, భూపతివెంకటేశ్వర్లు, బిల్లా మహేందర్ తదితరుల మీద దాడి చేసి గాయపర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశంలో లౌకిక ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలనే లక్ష్యంతో రాజ్యాంగ స్ఫూర్తితో సాహిత్య సదస్సు జరుపుకుంటే ఈ దారుణం చేయడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్యరాణి, గణేష్, మారుతి, విఠల్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుధాకర్

డిచ్‌పల్లిలో మేడే పోస్టర్ల ఆవిష్కరణ

డిచ్‌పల్లి, ఏప్రిల్ 29: మండల కేంద్రంలో ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి.జేపీ గంగాధర్ బీడీ కార్మిక నాయకులతో కలిసి సోమవారం మేడే దినోత్సవం పురష్కరించుకొని పోస్టర్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ ప్రభుత్వం గత పదేళ్ల కాలంలో కార్మికులకు చేసింది శూన్యమని దేశ సంపద అంబానీ, ఆదానీ లకు మోదీ దోచిపెడుతున్నరని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుప్రియ, లక్ష్మీ, సుజన, అరుణ, భావన, పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 23 మందిపై కేసు నమోదు

● ఇద్దరికి రెండు రోజుల చొప్పున జైలుశిక్ష

ఖిల్లా, ఏప్రిల్ 29:మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝులిపిస్తున్నారు. పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగనెవార్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ టి.నారాయణ నేతృత్వంలో ప్రతిరోజు తనిఖీలు చేస్తున్నట్లు ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ వి.వెంకట నారాయణ తెలిపారు. ఆదివారం రాత్రి వాహనాలు తనిఖీలు చేస్తుండగా 25 మంది మద్యం తాగి వాహనాలు నడిపినట్లు గుర్తించారు. వీరికి కౌన్సిలింగ్ నిర్వహించి సోమవారం ఉదయం కోర్టు మెజిస్ట్రేట్ సయ్యద్ ఖదీర్ ముందట హాజరుపర్చామన్నారు. వీరిలో 23 మందికి 22,500 రూపాయల జరిమానా, మరో ఇద్దరు వ్యక్తులకు రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

ముప్కాల్ పాఠశాలలో చోరీ

ముప్కాల్, ఏప్రిల్29: ముప్కాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గుర్తుతెలియని దొంగలు భీభత్స సృష్టించారు. ఈనెల 24నుంచి పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో పాఠశాలకు తాళలు వేశారు. సోమవారం ఉదయం పాఠశాలకు ఉపాధ్యాయులు వచ్చి చూడగా నాలుగు గదుల తలుపులు తెరిచి ఉన్నాయి. గుర్తుతెలి యని దొంగలు తాళలు పగులగొట్టి ఉండవచ్చని, పాఠశాలలోని ఎల క్ట్రానిక్, వస్తువులు, సౌండ్ బాక్సులు, తదితర వస్తువులు ఎత్తు కెళ్ళారని పాఠశాల సిబ్బంది తెలిపారు.

డొంకేశ్వర్‌లో ఉరేసుకొని మహిళ మృతి

డొంకేశ్వర్ ఏప్రిల్ 29: ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకొని మహిళ మృత చెందిన సంఘటన డోంకేశ్వర్ మండలం నూత్‌పల్లిలో జరిగింది. నూత్‌పల్లి గ్రామానికి చెందిన ఉమా (26) గత ఐదేళ్ళ క్రితం భర్త మృతి చెందడంతో ఆర్థిక పరిస్థితి బాగోలేక మానసికంగా కుంగిపోయింది. సోమవారం కుటుంబసభ్యులు బాడ్సి గ్రామానికి పెళ్ళికి వెళ్ళాన మనస్థాపం చెందిన ఉమా ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని మృతి చెందింది. పోలీసులు సంఘ టన స్థలాన్ని పరిశీలించారు. మృతురాలి తమ్ముడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రాహుల్ తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

బోధన్‌రూరల్,ఏప్రిల్29: బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామానికి చెందిన బీ.అనురాధ(30)అనే వివాహిత మహిళ ఆత్మహత్య చేసుకుందని బోధన్ రూరల్ ఎస్ఐ నాగనాథ్ తెలిపారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు, భర్త చెడు వ్యసనాలకు బానిసవ్వడంతో ఇంట్లో ఆదివారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నామన్నారు. మృతురాలికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉందన్నారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి పట్టివేత

● రెండు కిలోల 100 గ్రాముల గంజాయి స్వాధీనం


వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై వినయ్

ఆర్మూర్‌రూరల్, ఏప్రిల్29: వేల్పూర్ మండలం వెంకట్రాపూర్ రోడ్డు వద్ద సోమవారం గంజాయి తరలిస్తున్న అరెస్టు చేసి ఇద్దరు అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్టు వేల్పూర్ ఎస్సై వినయ్ తెలిపారు. నిర్మల్ జిల్లాకు చెందిన సయ్యద్ అజీం, షేక్ అద్నాన్‌సోహెల్ బాల్కొండ, వేల్పూర్, భీమ్‌గల్ మండలాలకు చెందిన యువతకు గంజాయి సరఫరా చేయడానికి వస్తున్నారన్నా సమాచారం రావడంతో నిఘా వేసి పట్టుకున్నామన్నారు. వెంకటాపూర్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించడంతో వారిని అపి తనిఖీ చేయగా సుమారు రెండు కిలోల 100గ్రాముల గంజాయి లభించిందన్నారు. మహరాష్ట్ర నుంచి తక్కువ రేటుకు గంజాయిని తీసుకువచ్చి ఇక్కడ ఎక్కువ రేటుకు విక్రయిస్తున్నామని నేరాన్ని అంగీకరించారన్నారు. ఈ సందర్భంగా ఎస్సై వినయ్ మాట్లాడుతూ వేల్పూర్ మండలంలోని యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, గంజాయి తాగడం చట్టరీత్య నేరామన్నారు. ఈ సమా వేశంలో ముప్కాల్ ఎస్సై బాస్కరచారి, విజయ్, సందీప్, శ్రావణ్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

ఎడపల్లి, ఏప్రిల్ 29: ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సీ ఫా రం గ్రామంలో గల బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మెట్టు భూమయ్య అనే వ్యక్తి మరణించినట్లు ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎడపల్లి మండలం ఠాణాకలాన్ గ్రామానికి చెందిన మెట్టు భూమయ్య (52) అనే వ్యక్తి తన టీవీఎస్ ఎక్సెల్ వాహనంలో ఎమ్మెస్సీ ఫా రంలో గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో పెట్రోలు పోసుకుని వస్తుండగా నిజామాబాద్ నుంచి వస్తున్న డీసీఎం వాహనం వెనుక నుంచి ఢీకొనడంతో అక్కడిక్కడే మరణించాడు.మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదుమేరకు కేసు నమో దు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

మనస్థాపం చెందిన వృద్ధురాలి ఆత్మహత్య

ముప్కాల్, ఏప్రిల్29: తన కొడుకుకు అయిన అప్పుల గురించి మనస్థాపం చెందిన తల్లి వరదకెనాల్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాల్కొండ మండలం కిసాన్‌నగర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎఎస్సై శంకర్ తెలిపిన వివరాల ప్రకారం పాతకల చిన్నుబాయి(70) తన కొడుకు పాతకాల ప్రవీన్ చేసిన అప్పుడు విషయంలో బాధపడుతూ మనస్థాపానికి గురైంది. ఆదివారం రాత్రి ఇంట్లో నుంచి బయలుదేరి కిసాన్‌నగర్ ఎస్సారెస్పా వరదకాలువపై దూకి ఆత్మహత్య చేసుకున్నట్టు కొడుకు ప్రవీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మతోన్మాద, విచ్ఛిన్నకర శక్తులను ఓడించాలి

పెద్దబజార్, ఏప్రిల్ 29: ప్రపంచ కార్మికులారా ఏకం కండి... మతోన్మాద, విచ్ఛిన్నకర శక్తులను ఓడించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. సోమవారం సీఐటీయూ కార్యాలయంలో మేడే కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేడే పోరాట స్ఫూర్తితో పెట్టుబడిదారుల పాలకవర్గ దోపిడీ దాడులు అనచివేతకు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి హక్కులు సాధించుకుంటూ వర్గ ఐక్యతను కాపాడుకున్న శ్రామిక ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రమదోపిడికి వ్యతిరేకంగా 8గంటల పనిదినం కోసం కార్మిక హక్కుల రక్షణ కై మేడే పోరాటంలో తమ ప్రాణాలను తృణపాయంగా అర్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గంగాధర్, లక్ష్మి, విజయ, కొండ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

మే 7 వరకు డిగ్రీ పరీక్షల ఫీజు గడువు

డిచ్‌పల్లి, ఏప్రిల్ 29: తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోని బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ కోర్సులకు చెందిన 1,3,5 వసెమిస్టర్ బ్యాక్‌లాగ్, 2019 నుంచి 2023 వరకు బ్యాచ్‌లకు చెందిన వారికి ఫీజు సెమిస్టర్ పరీక్షల ఫీజు చెల్లించుకునేందుకు మే 7 వరకు గడవు ఉందని కంట్రోలర్ ప్రొ.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. 100రూ.అపరాధ రుసుముతో మే 8 వరకు చెల్లించుకోవచ్చు అని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు తెలంగాణ యూనివర్సిటీ వెబ్‌సైట్ సంప్రదించాలని సూచించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన బ్రాంచ్ మేనేజర్లకు సన్మానం

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 29: జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో డిపాజిట్లపై అధికవడ్డీ మరియు ఎన్‌పీఏలో తగ్గింపు ఉందని అందుకు బ్యాంకు ఉద్యోగుల యొక్క సమిష్టి కృషే కారణమని డీసీసీబీ చైర్మన్ రమేష్‌రెడ్డి అన్నారు. గత ఏడాదికంటే ఈ ఏడాది డిపాజిట్లలో పెరుగదల కనిపించిందన్నారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైజనింగ్ మరియు మార్కెటింగ్ హబ్ రికవరీ అండ్ సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెల్‌ను ఆవిష్కరించారు. బ్రాంచ్ మేనేజర్లందరూ బ్యాంకు అభివృద్ధిలో తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మెంట్రాజ్‌పల్లి రైతులకు అవగాహన

డిచ్‌పల్లి, ఏప్రిల్ 29: మండలంలోని మెంట్రాజ్‌పల్లి రైతు వేదికలో నేడు కూరగాయాల సాగు, మట్టి నమూన పద్ధతులపై రైతులకు హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వార శాస్త్రవేత్తలు అవగహన కల్పిస్తారని వ్యవసాయ శాఖ అధికారి రాంబాబు తెలిపారు. రైతులు ఈ ఆవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

ఖిల్లా, ఏప్రిల్ 29: రైల్వేస్టేషన్‌కు వస్తున్న రైలు ముందుకు దూకి యువకుడు ఆత్మ హత్య చేసుకున్న ఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకున్నట్లు రైల్వే ఎస్ఐ.సాయిరెడ్డి తెలిపారు. రాత్రి రైల్వేస్టేషన్ అజంతా ఎక్స్‌ప్రెస్ స్టేషన్‌లోనికి రాగానే ప్లాట్‌ఫాంపై ఉన్న యువకుడు హఠాత్తుగా రైలుకు అడ్డంగా వెళ్లి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. యువకుడి వివరాలు తెలియరాలేదన్నారు. యువకుడు వైలెట్‌కలర్ షర్ట్, బ్లూకలర్ జీన్ పాయింట్ ధరించి ఉన్నాడని తెలిపారు. మృతదేహం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. మృతుడిని గుర్తుపట్టడానికి తమను సంప్రదించాలని సూచించారు.

చేపల వేటకు వెళ్లి చెరువులో మునిగి వ్యక్తి మృతి

డిచ్‌పల్లి, ఏప్రిల్ 29: డిచ్‌పల్లి బస్టాండ్ పక్కన గల చెరువులో ధర్పల్లి మండలం చల్లగరిగే గ్రామానికి చెందిన మీసాల సాయిలు(54) సోమవారం చేపల పట్టేందుకు చెరువలోకి దిగి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయాడని ఎస్సై మహేశ్ తెలిపారు. మృతుని కుమారుడు సాగర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రకటన జారీ చేశారు.

రోడ్డుపై వడ్లకుప్పను ఢీకొన్న ద్విచక్ర వాహనదారుడు

● తీవ్ర గాయాలు

డిచ్‌పల్లి, ఏప్రిల్ 29: డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అమృతాపూర్ గ్రామానికి చెందిన కుందేటి శ్రీకాంత్ అమృతాపూర్‌నకు తనబైకుపై వెళ్తుండగా ఆదివారం అర్ధరాత్రి డిచ్‌పల్లి పెద్దమ్మ మందిరం వద్ద రోడ్డు పై ఉంచిన ధాన్యం కుప్పను ఢీకొనడంతో శ్రీకాంత్‌కు తీవ్రగాయాలు అయ్యాయి తలకు తీవ్రమైన గాయాలు అయి అపస్మరక స్థితిలోకి వెళ్లిపో యినట్లు స్థానికులు తెలిపారు. చికిత్సకోసం జిల్లాకేంద్రఆసత్రికి తరలిం చారు.

● రోడ్లపై ధాన్యం ఆరబోస్తే చర్యలు తీసుకుంటాం : ఎస్సై

రైతులు పండించిన వరిధాన్యం రోడ్లపై ఆరాబోస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని డిచ్‌పల్లి ఎస్సై మహేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు పండించిన ధాన్యం ఖాళీ స్థలాల్లో లేదా వ్యవసాయ భూముల్లో ఆరాబోసుకోవాలని రోడ్లపై ధాన్యం ఆరాబోసి వాహనదారుల ప్రమాదాలకు కారణంకావొద్దని హెచ్చరించారు.

చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య

బోధన్‌రూరల్,ఏప్రిల్29: సాలూర మండల కేంద్రానికి చెందిన మహదేవ్ చంద్రకాంత్‌గిరి(26) అనే వ్యక్తి గ్రామ శివారులోని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని బోధన్ రూరల్ ఎస్ఐ నాగనాథ్ తెలిపారు. మద్యానికి బానిసైఆదివారం చెరువులోదూకి ఆత్మహత్య చేసుకున్నాడని, సోమవారం మృతదేహం బయటకు రావడంతో పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఆసుపత్రికి తరలించామన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నామన్నారు.

ఫాసిస్ట్ మూక దాడులను ఖండించాలి

డిచ్‌పల్లి, ఏప్రిల్ 29: కాకతీయ యూనివర్సిటీలో జరిగిన లౌకిక విలువలు సాహిత్యం అనే సదస్సులో చొరబడి పాసిస్ట్ మూక అల్లర్లు సృష్టించడం తగదని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ ఖండించారు. ఈ సమావేశంలో నరేందర్, గణేశ్, పాల్గొన్నారు.



అచ్చంపేటలో వరి ధాన్యం పరిశీలిస్తున్న చంద్రమోహన్‌రెడ్డి

కొనుగోళ్లను వేగవంతం చేయాలి

● అదనపు చంద్రమోహన్ రెడ్డి

నిజాంసాగర్, ఫిబ్రవరి 29: వరి ధాన్యం కొనుగోలుకేంద్రాల్లో కొనుగోళ్లను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. సోమవారం నిజాంసాగర్ మండలం బంజాపల్లి, గోర్గల్ గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, వరి ధాన్యం పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. అచ్చంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో ఎన్ని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలున్నాయని, ఇప్పటివరకు ఎంతమంది రైతుల నుంచి కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు 485మంది రైతుల నుంచి 77వేల 218బస్తాల వరిధాన్యం కొనుగోలు చేసినట్లు సీఈవో సంగమేశ్వర్‌గౌడ్ వివరించారు. కేంద్రంలో తాగునీటి వసతితోపాటు నీడ కల్పించాలని సీఈవోకు ఆదేశించారు.ఆయన వెంట ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ సురేష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, మాజీ సర్పంచ్, రైతులు తదితరులున్నారు.

హోటల్‌లో మద్యం పట్టివేత



పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం

మద్నూర్, ఏప్రిల్29: మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో గల హోటల్‌లో మద్యం విక్రయిస్తున్న వారిని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు బిచ్కుంద ఎక్సైజ్ ఎస్సై నగేష్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన ఎంజెప్‌వార్ సాహెబ్ రావు తన హోటల్‌లో మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు రైడ్ చేసి పట్టుకున్నామని, 5.04 లీటర్ల లిక్కర్, 4.55 లీటర్ల బీర్లు సీజ్ చేసినట్లు చెప్పారు. మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో శ్రీధర్, ప్రేమలత, దేవిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు వజ్రాయుధం

సదాశివనగర్, ఏప్రిల్29: ఇన్‌ఫైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ (ఐఎస్ఆర్‌డీ) స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో సదాశివనగర్ మండల కేంద్రంలో మండల మహిళ సమాఖ్య సమావేశంలో పాల్గొని ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సంతోష్‌కుమార్ మాట్లాడారు. భావిభారత నిర్మాణంలో యువ ఓటర్లదే నిర్ణయాత్మక పాత్రని, యువత చైతన్యవంతులై ప్రజాస్వామ్య పరిరక్షణలో పాలుపంచుకోవాలన్నారు. ఓటుహక్కు కలిగి ఉన్న ప్రతీ ఒక్కరిని చైతన్యవంతులను చేయాలన్నారు. ఓటింగ్ రోజును సెలవుదినంగా కాకుండా ఒక పండుగల ఓట్లు వేయడానికి ఓటింగ్ కేంద్రానికి వెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో ఐఎస్ఆర్‌డీ సంస్థ ప్రధాన కార్యదర్శి అమృతరాజేందర్, మహిళ సమాఖ్య అధ్యక్షురాలు శోభ, డీపీఎం వకుళ, ఏపీఎం రాజారెడ్డి, మండల విద్యాధికారి యూసెఫ్, సీసీలు ఆంజనేయులు, లింగం, రాము, తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

తాడ్వాయి, ఏప్రిల్29: మండలంలోని కృష్ణాజీవాడి గ్రామ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. కృష్ణాజీవాడి గ్రామానికి చెందిన తోడగల స్వామి, ఆయన భార్య శైలజను బైక్‌పై ఎక్కించుకుని ఫించన్ తీసుకోవడానికి గుడి వద్దకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. స్వామి బైకును ఎదురుగా వస్తున్న మరో బైక్ ఢీకొనడంతో ముగ్గురికి గాయాలయ్యాయని తెలిపారు. చిన్నమల్లారెడ్డి గ్రామానికి చెందిన సురేష్ కామారెడ్డి నుంచి కృష్ణాజీవాడి వైపుకు వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

తాడ్వాయి, ఏప్రిల్29: తాడ్వాయి పోలీసుస్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపినందుకు ఒకరికి మూడురోజుల జైలు శిక్ష పడినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపిన మెదక్‌కు చెందిన ఫకీర్ రహీంకు జైలు శిక్ష పడినట్లు తెలిపారు. ఎవరైనా మద్యం తాగి వాహనం నడిపినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

బీర్కూర్, ఏప్రిల్29: మండలంలోని బరంగేడ్గి గ్రామంలో బస్టాండ్ వద్ద బాబా సాహెబ్‌యూత్, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. సోమవారం బుద్ధ గురువు బంతే సంగ్‌పాల్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించి దేశ ప్రజలకు అందించారని అన్నారు. కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు బంగారు సాయిలు, బంగారు మైశయ్య, దేశయిపేట్ ప్రశాంత్ క్యాకయ్య, మహేష్, గంగారాం, బాబా సాహెబ్ యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు



రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్



బాన్సువాడలో రక్తదానం చేస్తున్న యువకులు

యువత రక్తదానానికి ముందుకు రావాలి

● ఒకరి రక్తదానంతో ఆపదలో ఉన్న ముగ్గురి ప్రాణం కాపాడొచ్చు: కలెక్టర్ జితేష్ వి.పాటిల్

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 29: ఆరోగ్యవంతంగా ఉన్న యువత రక్తదానానికి ముందుకు రావాలని, ఒకరి రక్తదానంతో ఆపదలో ఉన్న ముగ్గురికి ప్రాణం పోయొచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. సోమవారం వైద్య ఆరోగ్య, పశుసంవర్థక, రెడ్‌క్రాస్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛంధ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి ప్రజలు మానవతాహృదయులని, ఏసమయం లోనైనా రక్తదానానికి ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. కుల, మత తారతమ్యాలు లేకుండా ఆరోగ్యవంతులైన వ్యక్తులు ఎవరైనా ప్రతీ మూడు నెలలకొకసారి రక్తదానం చేయవచ్చని, సమాజ శ్రేయస్సు కోరి నిస్వార్థంగా ముందుకు రావాలని కోరారు. రక్తదానం చేయడంతో బలహీనులు కారని, గుండె జబ్బులు, క్యాన్సర్, కోలెస్ట్రాల్ వంటి జబ్బులు కూడా దరిచేరవని ఆరోగ్య సంస్థ తెలిపిందని అన్నారు. ఆపద సమయంలో రక్తం లభించక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతీఒక్కరు రక్తం ఇవ్వాలని తెలిపారు. తలసేమియాతో బాధపడుతున్న, డెంగ్యూ వల్ల ప్లేట్‌లెట్స్ పడిపోతున్న వ్యక్తులకు, ప్రమాదాలలో గాయపడిన వారికి రక్తం ఎక్కించాల్సి ఉంటుందని, జిల్లాలో రక్తం నిల్వలు ఉంటేవారి ప్రాణాలను కాపాడుకోగలుగుతున్నామని అందుకే జిల్లాలో విస్తృతంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి సింహరావు, రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ రాజన్న, డీయంహెచ్‌వో లక్ష్మణ్‌సింగ్, కార్యదర్శులు రఘుకుమార్, నర్సింహ, డా.సంజయ్, శ్రీనివాస్, దేవేందర్, పోచయ్య పాల్గొన్నారు.

● ఏఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

బాన్సువాడటౌన్: ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఏఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ మోహరిల్ శ్రీనివాస్‌రావు జన్మదిన వేడుకల సందర్భంగా సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవడం ఎంతో గొప్పదన్నారు. ఆరోగ్యవంతులైన వ్యక్తులు ఎవరైనా ప్రతీ మూడు నెలలకొకసారి రక్తదానం చేయవచ్చని, సమాజ శ్రేయస్సు కోరి నిస్వార్థంగా ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్‌ప్రసాద్, ఏఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సంతోష్, రఘుమంత్రి గణేష్, మధుసూదన్‌రెడ్డి, అక్బర్, రహీం, లాయఖ్, తదితరులున్నారు.



కాంగ్రెస్ నాయకులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి మండవ

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

● మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు

బీర్కూర్, ఏప్రిల్ 29: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేస్తున్న సురేష్ షెట్కార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన బీర్కూర్ మండల కేంద్రానికి విచ్చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తతో సమావేశమయ్యారు. ఆయనను పార్టీ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు. భారీ మెజారిటీ సాధించే దిశగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, రాంబాబు, ఓంకార్, సాయిలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

పెద్దకొడప్‌గల్, ఏప్రిల్29: బైకు అదుపుతప్పి కిందపడిన ప్రమాదంలో ఓ మహిళ మృతిచెందిన ఘటన పెద్దకొడప్‌గల్ మండల శివారులో సోమవారం చోటుచేసుకుంది. బిచ్కుంద మండలం చిన్నదేవాడ గ్రామానికి చెందిన కుర్మ అంజవ్వ (40) తన కుమారుడు సాయిగొండతో కలిసి హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఈక్రమంలో సోమవారం ఉదయం తన కుమారుడితో కలిసి అంజవ్వ చిన్నదేవాడ గ్రామానికి వస్తుండగా, పెద్దకొడప్‌గల్ శివారు 161జాతీయ రహదారిపై ఎల్కంటి చెరువు వద్ద బైకు అదుపుతప్పి పడిపోవడంతో అంజవ్వ కింద పడి అక్కడికక్కడే మృతిచెందింది. సాయిగొండకు స్వల్ప గాయాలయ్యాయి. ఈవిషయం తెలియడంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని గాయపడిన సాయిగొండకు చికిత్సనిమిత్త ఆసుపత్రికి తరలించారు. మృతురాలు బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సురేష్ షెట్కార్‌ను గెలిపించాలి: షబ్బీర్ అలీ

దోమకొండ, ఏప్రిల్ 29: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సురేష్ షెట్కార్‌ను గెలిపించాలని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అన్నారు. మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ మాట్లాడుతూ.. చేతి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలించాలన్నారు. దోమకొండ మండలంలోని వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది షబ్బీర్‌అలీ, సురేష్ షెట్కార్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కైలాస్ శ్రీనివాస్, జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, మండలాధ్యక్షుడు అనంత్‌రెడ్డి, స్వామి, రామస్వామిగౌడ్, శ్రీకాంత్, నర్సారెడ్డి, నర్సయ్య, పోగుల కవిత, అంజలి, శ్రీనివాస్,శంకర్‌రెడ్డి, మధు, బాపురెడ్డి, గోపాల్‌రెడ్డి, రమేష్, రసూల్, జీవన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సంజీవ్, సత్యనారాయణ, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



దోమకొండలో మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

రేణుకా ఎల్లమ్మ తల్లికి బోనాల సమర్పణ

బీబీపేట, ఏప్రిల్ 29: మండలంలోని మల్కాపూర్ గ్రామంలో గౌడ కులస్థులు రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. సిద్ధియోగం పండుగలో భాగంగా సోమవారం ఏడంతరాల బోనం మంగళ వాయిద్యాలచే అమ్మవారికి సమర్పించినట్లు వారు తెలిపారు. అనంతరం పుట్ట బంగారం తీసుకువచ్చి గద్దె వేశారు. అమ్మవారికి నిత్యపూజ, పుట్టకు దనిపోయుట, గడపావన పూజలు, కంకణధారణ, లంద పూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. రాత్రివేళలో మిద్దె రాజేశ్వర్‌గౌడ్ కళాబృందంచే ఒగ్గుకథ కాలక్షేపం కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.



బోనాలను ఊరేగింపుగా తీసుకు వస్తున్న గౌడ కులస్థులు

అడవిపందులను ఢీకొని ఒకరి మృతి

మాచారెడ్డి,ఏప్రిల్ 29: మండలంలోని సర్దాపూర్ తండాకు చెందిన గంగారం నాయక్ (45) అడవి పందులు ఢీకొనడంతో మృతి చెందాడు. ఈనెల 27న గంగారం నాయక్ బంజపల్లి తండాకు చెందిన భూక్య అమర్‌సింగ్ ఇద్దరు కలిసి కామారెడ్డిలో పనులు ముగించుకుని బైక్‌పై తిరిగి వస్తుండగా రాజ్‌ఖాన్‌పేట్ సమీపంలోని అటవీ ప్రాం తంలో అడవి పందులు బైక్‌కు అడ్డురావడంతో కిందపడి గంగారాం తీవ్ర గాయాలపాలయ్యాడు. అమర్‌సింగ్ సైతం తీవ్ర గాయాలపాలం వీరిని చికిత్స నిమిషం కామారెడ్డి ప్రభుత్వాసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. గంగారం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందాడు. మృతునికి భార్య మమత, కుమారుడు, కూతురు ఉన్నారు. గాయాలపాలైన అమర్‌సింగ్ కామారెడ్డిలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఓటర్లకు అవగాహనపై ఫొటో ప్రదర్శన

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 29: ప్రతి ఓటరు నిజాయితీతో ఓటు వేయడం ద్వారా చైతన్యవంతమైన ప్రజాస్వామ్యానికి ఊతం ఇవ్వాలని ఎన్నికల సాధారణ పరిశీలకురాలు ఎలిస్ వజ్ అర్ పిలుపునిచ్చారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంపుదిశగా ఓటర్లకు అవగాహన కల్పించేందుకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన మూడు రోజుల ఛాయాచిత్ర ప్రదర్శనను అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటరు చైతన్య ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనించదగ్గ విషయమని సమాజంలోని విద్యావంతులు, ప్రజలు ఓటు విలువ తెలుసుకొని ప్రజాస్వామ్య పద్ధతిలో నిజాయితీగా ఓటు వేయాలన్నారు. యువత ఓటు వినియోగించడంలో నిజాయితీని ప్రదర్శించాలన్నారు. ఈ ఛాయాచిత్ర ప్రదర్శన మే1వ తేదీ వరకు కొనసాగుతుందని 1951 నుంచి ప్రారంభమైన భారత ఎన్నికల చరిత్ర, మొబైల్ యాప్‌లు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వరకు అన్ని అంశాలను ప్రదర్శనలో వివరించారు.

రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సౌత్ క్యాంపస్ విద్యార్థులు

దోమకొండ, ఏప్రిల్ 29: రోడ్డు భద్రతా ప్రమాణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలంగాణ సౌత్ క్యాంపస్ విద్యార్థులు, దోమకొండ ట్రస్ట్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ప్రొఫెసర్ అంజయ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వాహనాలు నడిపే సమయంలో ఫోన్ మాట్లాడవద్దన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు గణేష్ యాదవ్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సతీష్

గాంధారి,ఏప్రిల్ 29: ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అనుముల సతీష్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

గుర్తుతెలియని శవం లభ్యం

కామారెడ్డిటౌన్, ఏప్రిల్ 29: కామారెడ్డి పెద్దచెరువు కట్టకింద ఉన్న ఒక వ్యవసాయ బావిలో గుర్తుతెలియని మగ వ్యక్తి శవం లభ్యమైనట్లు పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం తెలిపారు. శవం నీళ్లలో పడి ఉన్నదని వ్యవసాయ భూమిని కౌలుకు చేస్తున్న కొత్తురు రాజశేఖర్ గమనించి సమాచారం అందించాడని వెంటే అక్కడికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీసి 45 నుంచి 50 సంవత్సరాల వయస్సు గల మగవ్యక్తి శవంగా గుర్తించినట్లు తెలిపారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

మద్నూర్, ఏప్రిల్ 29: మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మద్నూర్ ఆధ్వర్యంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని, దీంతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని మార్కెట్ కమిటీ కార్యదర్శి విఠల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి బాబు రావు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు అనిల్, సతీష్‌లు పాల్గొన్నారు.

అఖండ హరినామ సప్తాహలో మాజీ ఎమ్మెల్యే



మాజీ ఎమ్మెల్యేను సన్మానిస్తున్న అర్చకులు

మద్నూర్, ఏప్రిల్ 29: మండలంలోని కొడిచిర గ్రామంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న హరినామ సప్తాహ ముగింపులో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, పశువైద్యుడు బండి విజయ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ధర్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ధర్మం నెగ్గుతుందని, ధర్మ విజయం సాధిస్తామన్నారు. భక్తిశ్రద్ధలతో ధర్మాన్ని రక్షించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సప్తాహ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజల్లో దైవ భక్తి పెరుగుతుందని గుర్తు చేశారు.

ఆర్ఎస్ఎస్ ప్రాథమిక వర్గ ముగింపు

మద్నూర్, ఏప్రిల్ 29: మండల కేంద్రంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రాథమిక వర్గ ముగిసింది. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు దేశ భక్తి, వ్యాయామం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ.. ప్రపంచంలో అతి ప్రాచీన దేశం మన భారత దేశం, అలాంటి పవిత్ర దేశంలో జన్మించడం అదృష్టం. జగద్గురు స్థానంలో నిలువడానికి అంకుఠిత దీక్షతో రాష్ట్రీయ స్వయం సేవక్ నిరంతరం శాఖ కొనసాగిస్తుందన్నారు. విస్తరణ కోసం సంఘం ప్రతి సంవత్సరం శిక్ష వర్గలు నిర్వహిస్తుందన్నారు. ఈ సంవత్సరం నుంచి ప్రారంభిక వర్గ పేరుతో కొత్త వారికి మూడు రోజుల శాఖ ప్రశిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రారంభిక శిక్ష వర్గలో పాల్గొన్న వారు దేశ భక్తి, సంస్కారం గురించి వివరించారు. కార్యక్రమంలో సంజయ్, సంతోష్, ఉమాకాంత్, నాందేవ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఏడుగురిపై కుక్కల దాడి

బిచ్కుంద, ఏప్రిల్ 29: పట్టణంలోని కొత్తబస్టాండ్ తదితర ప్రాంతాల్లో సోమవారం ఏడుగురిపై కుక్కలు దాడిచేశాయి. కుక్కకాటుకు బలైన బాధితులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారు. మందలు మందలుగా క్కులు రోడ్లపై విధులలో సంచరించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

కోటగిరిలో ధాన్యం ఇవ్వాలని రైతుల ధర్నా



కోటగిరి, ఏప్రిల్ 29: నిజామాబాద్ జిల్లా కోటగిరి మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిల్వచేసిన ధాన్యాన్ని తిరిగిఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. కోటగిరి మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట సోమవారం మరోమారు రైతులు ధర్నా నిర్వహించారు. రెండు రోజుల క్రితం మార్కెట్ కమిటీ కార్యాలయంలో డీడీలు ఇచ్చేందుకు వెళ్లిన అధికారులు అందుబాటులో లేకుండా పోయారు. మరోమారు డీడీలను కార్యాలయంలో ఇచ్చేందుకు వెళ్లగా కార్యదర్శి అందుబాటులో లేకపోవడంతో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. 45రోజులుగా మార్కెట్ కమిటీ కార్యాలయానికి విధులకు హాజరు కావడం లేదని రైతులు ఆరోపించారు. ధాన్యం తిరిగి తీసుకునేందుకు కోర్టు నుంచి ఉత్తర్వులు జారీ అయిన అధికారులు పట్టించుకోకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ ధాన్యాన్ని తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గోదాంలో ఉన్న ధాన్యం తీసుకుని అమ్ముకుంటామని రైతులు తెలిపారు. ప్రస్తుతం ధాన్యానికి మంచి ధర ఉందని, ఈ సమయంలో అమ్ముకుంటే మేలు జరుగుతుందన్నారు. ధాన్యం ధర తగ్గితే తాము నష్టపోవాల్సి వస్తోందని అధికారులు స్పందించి తమ ధాన్యాన్ని తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శంకర్ పటేల్, మాజీ ఏఎంసీ చైర్మన్ గంగాధర్, రైతులు నాగనాథ్ పటేల్, హన్మంత్ రావు, సాదక్, జగన్, ఫారూఖ్, బాబు ఖాన్, ఈర్వంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్	మనజుమిల్ బాయ్స్
శాంతి	టిల్లు స్క్వేర్
ప్రియా 70	ది ఫ్యామిలీ స్టార్
ప్రియా 35	గీతాంజలి మళ్లీ వచ్చింది

బాన్సువాడ

మహేశ్వరి	గీతాంజలి
వెంకటేశ్వర	రత్నం

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	100	180	200
వెన్‌కాబ్(కిలో)	100	200	220

